క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

వాకర్స్ క్లబ్ గవర్నర్ చక్రపాణి



వాకర్స్ క్లబ్ గవర్నర్ చక్రపాణిని సన్మానించిన నేతలు

హుడాకాంప్లెక్స్: వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని హైదరాబాద్ వాకర్స్ క్లబ్ గవర్నర్ టి.చక్రపాణి అన్నారు. గురువారం గ్రేటర్ దిల్‌సుఖ్‌నగర్ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోం గ్రౌండ్‌లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన అనంతరం చక్రపాణి మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసిన క్లబ్ అధ్యక్షులు జగిని శ్రీనివాస్‌గుప్తా బృందాన్ని అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని క్లబ్‌లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. మెగా హెల్త్ క్యాంప్‌లో 161 మంది వాకర్స్‌కు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ వాకర్స్‌క్లబ్ కార్యదర్శి దాచేపల్లి శ్రీనివాస్, చొల్లేటి ఆనంద్, ప్రాజెక్ట్ ఛైర్మన్లు కాశెట్టి నగేష్‌గుప్తా, కూర శ్రీనివాస్‌గుప్తా, వాకర్స్‌క్లబ్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, పొద్దుటూరి వేణు గోపాల్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ట్రస్టు చేయూత

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో డబ్బులు లేక అసంపూర్తిగా నిలిచిపోయిన నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురి ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. గ్రామానికి చెందిన జయమ్మ, మోనాజీ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సిమెంట్, ఇసుక, ఇటుకను ట్రస్ట్ సభ్యుల ద్వారా గురువారం అందజేశారు. సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు రంగయ్య, రవి కుమార్, శేఖర్, రాములు, తిరుపతినాయక్, రమేశ్, పాండు, రాఘవేందర్, రాజు, రవి తదితరులు ఉన్నారు.

కొండ్రిగానిబోడ్ తండాలో కంటివెలుగు శిబిరం

కడ్తాల్: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండ్రిగానిబోడ్‌తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సేవ్యా భావోజీతో కలిసి జెడ్పీటీసీ ప్రారంభించారు. కంటి పరీక్షల కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ వైద్యులే గ్రామాల్లోకి వచ్చి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీడీఓ రామకృష్ణ, ఉప సర్పంచ్ శ్రీనునాయక్, డాక్టర్లు కిరణ్, సంపూర్ణ, నాయకులు రాజు, పరుశురాం, నరేశ్, గణేశ్, రంగా, కార్యదర్శి లింగారెడ్డి, ఆశ వర్కర్లు ఉన్నారు.

దర్గా నిర్మాణానికి విరాళం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామంలో దర్గా నిర్మాణానికి స్థానిక నాయకులు బోదాసు మహేశ్ రూ.3లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం దర్గా నిర్మాణ పనులకు గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మైనారిటీ నేతలు మహేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, నాయకులు రాములు, జంగయ్య,శేఖర్, రాజు, కృష్ణ,ఫారుఖ్,ర ఫిక్,గౌసు ఉన్నారు.

హామీలు విస్మరించిన ప్రభుత్వాలను తరిమికొడదాం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



జోడో యాత్రలో కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను విస్మరించాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జంగారెడ్డిపల్లిలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం దోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు పర్యటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని కరపత్రాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య, డబల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, దళితులకు 3 ఎకరాల భూమి తదితర హామీలన్నీ తుంగలో తొక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్త చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఎండీ.అజీం, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్యగుప్తా, సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి రవీందర్, విష్ణుగౌడ్, సేవాదళ్ అధ్యక్షుడు దశరథం, రవి, రామకృష్ణ, శశిధర్‌రెడ్డి, సుజన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర



బడంగ్‌పేట్: దేవతల గుట్టపై.. మేయర్ చిగురింత పారిజాత, కార్పొరేటర్లు

ఘనంగా హనుమాన్ జయంతి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- వాడవాడలా శోభాయాత్రలు, బైక్ ర్యాలీలు
- ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం

మహేశ్వరం: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దేవాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. భజరంగ్‌దల్, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక సమరసత వేదిక అధ్యక్షుడు అప్పల ప్రసాద్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. అంతకు ముందు అమీర్‌పేట్, మన్సాన్‌పల్లి చౌరస్తా, మహేశ్వరం మండల కేంద్రం, మహేశ్వరం గేటు, శ్రీశైలం జాతీయ రహదారి నుంచి తుక్కుగూడ వరకు వీహెచ్‌పీ, భజరంగ్‌దల్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు యాదవ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదిష్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్: హనుమాన్ జయంతి వేడుకలను గురువారం బడంగ్‌పేటలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా.. బాలాపూర్ దేవతలగుట్టపై వెలసిన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాతరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్లు ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలునాయక్, బండారి మనోహర్, బాలాపూర్ వాసులు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, దేవతలగుట్ట దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, వానరసేనా, హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.



మహేశ్వరం: శోభాయాత్రలో ప్రసాద్, నాయకులు

మీర్‌పేటలో..

మీర్‌పేట: కమలానెహ్రూనగర్ యంగ్‌స్టార్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ నుంచి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజు, మాదరి రమేష్, రమేష్‌యాదవ్, లక్ష్మణ్, శివగౌడ్, దేవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ, పులిహోర పంపిణీ

కందుకూరు: హనుమాన్ జయంతి సందర్భంగా.. ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సత్యనారాయణ గుప్తా, రఘుబాబు, కొత్తగూడ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్‌గౌడ్, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, స్థానిక నాయకులు జైపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,అంజిరెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

పహాడీషరీఫ్‌లో..

పహాడీషరీఫ్: హనుమాన్ జయంతి సందర్భంగా మామిడిపల్లి శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ద్యాసాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త ఎడ్ల కృష్ణారెడ్డి జెండా ఊపి శోభయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మహేశ్వరం ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్, బీఆర్ఎస్ నేత మనోహర్ రెడ్డి, కార్పొరేటర్లు శివకుమార్, పవన్‌కుమార్ యాదవ్, సబిత, నాయకులు కృష్ణారెడ్డి, నరేందర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘ నేతలు

జిన్నాయిగుట్టలో..

తుక్కుగూడ: హనుమాన్ జయంతి సందర్భంగా జిన్నాయిగుట్ట శ్రీలక్ష్మీ నరిసింహస్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహానికి భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృత అభిషేకం, నాగవల్లి దళార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివశంకర్, అర్చకులు మురళీశర్మ, అజయ్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

దిల్‌సుఖ్‌నగర్: హనుమాన్ జయంతి వేడుకలను గురువారం దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, ఆర్‌కే పురం, మలక్‌పేట్, సైదాబాద్, మాదన్నపేట్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలను నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు రహదారులపై స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. శోభాయాత్రలో జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పలుచోట్ల పండ్లు పంపిణీ చేశారు. వీహెచ్‌పీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: కమలానెహ్రూనగర్ కాలనీలో..



పహాడీషరీఫ్: మామిడిపల్లిలో శోభాయాత్ర

బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయండి



సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

- మంత్రి సబితారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని బేగంపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సర్పంచ్ వరికుప్పల గోవర్ధన్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామానికి వచ్చిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఉప సర్పంచ్ బండ రవీందర్, వార్డు సభ్యులు రమావత్ శోభ వెంకటేష్ నాయక మదారం మల్లమ్మ నర్సింహగౌడ్, గౌర భాస్కర్, నాయకులు చిట్టి మల్లేష్, కొర్ర సీతారామ్, హేమానాయక్, శంకర్‌నాయక్, దయ్యాల మహేందర్, మాదారం శ్రీకాంత్, ఆకుల శేఖర్, బండ మహేశ్, బండ విజయ్‌కుమార్ తదితరులకు మంత్రి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు..లింగంముది రాజ్, తిరుపతయ్య, ఎం.కుమార్, కొర్ర రవి, జి.కృష్ణ, ఎండీ.షఫీక్, జాపాల రాంచంద్రి, జాపాల రవి, సుంకరి జంగయ్య, పులగాజుల మహేందర్, రుద్రపాల కృష్ణ, వరికుప్పల అంజయ్య, రాజు, పాండు, గౌర శ్రీశైలం, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మీర్‌పేట: వేడుకల్లో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు



తుక్కుగూడ: బీజేపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

మీర్‌పేట: బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మీర్‌పేట కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో మీర్‌పేట కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ స్థాపించిన జనసంఘ్‌ను దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ దేశ భవిష్యత్తుకై నాడు భారతీయ జనతా పార్టీగా నామకరణం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, పసునూరి భిక్షపతి చారి, భీంరాజ్, నాయకులు ప్రభాకర్, యాదగిరి యాదవ్, నాగరాజు, సుధాకర్, హనుమంతరావు, శ్యాంసుందర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మండల కేంద్రంలో..

కందుకూరు: బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు అనేగౌని అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా పంచాయతీరాజ్ కన్వీనర్, కొత్తగూడ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఎగ్గిడి సత్తయ్య, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు నల్లబోలు నర్సింహారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, మండల కార్యదర్శి ఆంజనేయులు, నవీన్, నరసింహ, నర్సింగ్‌రావు, యువమోర్చా అధ్యక్షుడు లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రావిర్యాల గ్రామంలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఆవిర్భవించి నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ కౌన్సిలర్లు, బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



హుడాకాంప్లెక్స్: ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి

సరూర్‌నగర్‌లో..

హుడాకాంప్లెక్స్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ జెండావిష్కరణ అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రధాని మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులపై ఒత్తిడి తేవొద్దు



ఆన్‌లైన్‌లో జాతీయ విద్యావిధానంపై చర్చిస్తున్న విద్యావేత్తలు, విద్యార్థులు

- నూతన విద్యావిధానంపై చర్చలో విద్యావేత్తలు

బడంగ్‌పేట్: నూతన జాతీయ విద్యావిధానంపై పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శైలజారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభ్యసన అంతరాలపై ఆన్‌లైన్ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించగా.. పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సైంటిస్టులు, విద్యార్థుల తల్లితండ్రులు చర్చాగోష్టిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ సృజనాత్మకతపై ఏకాగ్రత చూపేలా విద్యార్థులను ప్రేరేపించాలని సూచించారు. విద్యావేత్త సుబ్బలక్ష్మి మాట్లాడుతూ.. అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఏటైంలో వచ్చినా విద్యార్థి ధైర్యంగా ఎదుర్కొనేలా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. సీమ శారధ మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు నైపుణ్యాలను నూతన విద్యావిధానంలో(ఎన్‌ఈపీ–2020) పొందు పరిచారని, వాటిని అమలు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. మరికొంత మంది ప్రముఖులు మాట్లాడుతూ.. మార్కులపై విద్యార్థులను ఒత్తిడి చేయకుండా తనంతట తానుగా చదువుతూ.. నైతిక విలువలు పెంపొందించుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దితే.. తన కాళ్లపై తాను నిలబడగలుగుతారని సూచించారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు. మంచి వాతావరణంలో బోధన జరపాలన్నారు. జాతీయ విద్యావిధానంపై చర్చించి విలువైన సూచనలు చేసిన విద్యావేత్తలకు, ఉపాధ్యాయులకు, సైంటిస్టులకు, విద్యార్థుల తల్లితండ్రులకు విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య, ప్రిన్సిపాల్ శైలజారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

పేదల అకౌంట్లలో రూ.15 లక్షల వాగ్దానం ఏమైంది?

ప్రధానికి కాంగ్రెస్ నాయకుల పోస్ట్‌కార్డులు

దిల్‌సుఖ్‌నగర్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 2014 ఎన్నికల సందర్భంగా పేదల బ్యాంక్ ఖాతాల్లో వేస్తానన్న రూ.15 లక్షల రూపాయలు, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని మహేశ్వరం నియోజవర్గ నాయకుడు భాస్కర్‌రెడ్డి ప్రశ్నించారు. రామకృష్ణాపురం డివిజన్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, మహమ్మద్ గుల్షన్ ఆధ్వర్యంలో పేదలకు బ్యాంక్ అకౌంట్లలో నగదు జమ చేయాలని, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్‌కేపురంలో గురువారం ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ రెడ్డి ... మా బ్యాంకు ఖాతాల్లోకి పంపుతామని మీరు వాగ్దానం చేసిన రూ. 15 లక్షలు ఎప్పుడు పంపుతారో దయ చేసి చెప్పాలని ప్రధానిని కోరుతూ లేఖ రాశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మధుసూదన్ రావు, రాష్ట్ర యువజన నాయకులు సి.ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించండి

తపస్ జిల్లా అధ్యక్షుడు కాశీరావు

మంచాల: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఆసంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. ఏళ్లతరబడిగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశీరావు, ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్, కోశాధికారి కృష్ణ, నాయకులు.. శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు రవి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు